ప్రకాశం జిల్లా, తేది.30.01.2026.

పోలీస్ విధుల నిర్వహణకు డైరీ, పోలీస్ సంక్షేమ సమాచార దీపిక ఎంతో ఉపయోగకరం : ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,గారు

పోలీస్ సంక్షేమ సమాచార దీపిక, డైరీ-2026ను పోలీసులకు అందజేసిన జిల్లా ఎస్పీ గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గౌరవ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., గారు ఆవిష్కరించిన రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ-2026 మరియు పోలీస్ సంక్షేమ సమాచార దీపికను శుక్రవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అందజేశారు.

ఈ డైరీలో పోలీస్ అధికారులు, సిబ్బందికి నిత్య విధుల నిర్వహణలో అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారం పొందుపరచడంపై జిల్లా ఎస్పీ గారు హర్షం వ్యక్తం చేశారు. ఇది విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు వారి పనితీరును మరింత సమర్థవంతంగా చేయడంలో దోహదపడుతుందన్నారు.

అలాగే పోలీస్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన సమాచార దీపిక సిబ్బందికి అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఈ డైరీలోని సమాచారాన్ని సమర్థంగా వినియోగించుకుని తమ విధులను క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సీఐ CH. హాజరత్తయ్య (రాష్ట్ర జనరల్ సెక్రటరీ), ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఐటి కోర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రమణ రెడ్డి, ఆర్ ఎస్సై తిరుపతిస్వామి(రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్), ఎస్పీ సీసీ నారాయణ, ASI మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.







PRAKASAM
POLICE

PRAKASAM
POLICE
SP